కథానిక

# నాకు తెల్సిన నిజం

## సుదర్శన్ పెళ్ళికి వెళ్ళాలి

చిన్ననాటి స్నేహితుడు గదా!

వాడు నా పెళ్ళికి రాలేదు.

వాడు చెసిన తప్పు నేను చేయను

నా పెళ్ళయి నాల్గు క్యాలండర్లు మారినయి.

మేం ఇద్దరం నల్గురం అయ్యాము.

వాడి పెళ్ళికి మాత్రం కాలం కల్సిరాలేదు.

అసలు వాడికి పెళ్ళి అవుతుందా?

ఇలా నలభయి పడిలోకి వచ్చేస్తే?

ఓ సంవత్సరం సైతం కల్సినపుడు రంగవల్లితో పెళ్ళి ఖాయమందన్నావు. మిలట్రీ అతన్ని పెళ్ళాడి వెళ్ళిపోయిందిగదా? అని నాకు తెల్సిన సంగతి అడిగాను.

అవునన్నట్టుగా తల ఊపాడు.

'నిన్నే ఆవిడే ప్రేమించింగదట్రా?'

తల ఊపాడు మళ్ళీ.

'నువ్వు గాఢే ప్రేమించలేదా?'

'అదేం లేదు' అన్నాడు నెమ్మదిగా.

'మరి?'

'మరో ఆరు నెలలు ఆగమన్నాను' అన్నాడు.

'ఎందుకట?'

'బ్రతుకులో పూర్తిగా సెటిల్ కాకుండా పెళ్ళేమిటి?' అనిపించింది.

'ఇప్పటికయినా ఆ సెటిల్ అయ్యే కార్యక్రమం పూర్తి అయిందా? ఇంకా ఏమైనా గడువుందా?' అన్నాను ఎద్దేవగా చూస్తూ.

'ఈ ఏడు చేసుకుంటాను' అన్నాడు తేస్తూ.

'ఎన్ని మంచి సంబంధాల్ని మిస్ అయ్యావో ఒక్కసారి ఆలోచించు? అందునా నిన్ను కావాలని కోరుకున్న వాళ్ళు!'

'ఏం చేయనురా'

'అరేయ్ . చాలాసార్లు మనం అనుకున్నట్టుగా జరగడానికి ఈ బ్రతుకు మొత్తం చాలదు అనిపిస్తుంది గదా. పైగా వయస్సు అనేది మళ్ళీ తిరిగి వచ్చేది కాదుగదా! కనీసం ఈ జ్ఞానమన్నా లేకపోతే ఎలా?' అని చెప్పాను. ఎట్టకేలకు తుట్ట తుదకు చిట్ట చివరకు వాడ దగ్గర నుంచి పెళ్ళి కార్డు వచ్చింది. అమ్మాయి పేరు లతట. చాలా బావుంది పేరు. మనిషి కూడా బాగానే ఉండి ఉంటుంగి.

అయినా పెళ్ళిక వెళ్తున్నాం గదా! తినబోతూ రుచి అడగడమెందుకు? అనుకున్నాను.

★★ ★★ ★★

బస్సు దిగి రిక్షా కట్టించుకొని పెళ్ళి మంటపం దగ్గరకు చేరాను.

చాలా బాగా అలంకరించారు.

ఆహ్వానించే దగ్గర — అంతా — మావాళ్ళే వున్నారు.

నేను కనిపించగానే చేస్తున్న పని వదిలేసి గుంపుగా మట్టు ముట్టారు.

కుశల ప్రశ్నలూ, పరామర్శలూ, ప్రయాణ విశేషాలూ, పూర్తి అయ్యాక నేమా వాళ్ళతోటే అక్కడే సెటిల్ అయిపోయాను.

ఇంతలో రాధ కనిపించాడు లోన నుంచి వస్తూ

రాధ అంటే ఆడపిల్ల కాదండోయ్. మగ. మా చిన్ననాటి స్నేహితుడు.

పేరు రాధయ్య. ఇప్పుడు హిమాచలప్రదేశ్ లో ఇంజనీరుగా పని చేస్తున్నాడు. వాని భార్యా, కూతురు పోయిన ఏండలప్పుడు కారు యాక్సిడెంటులో చనిపోయారు. నేను వెళ్ళి నాల్గురోజులుండి ఓదార్చి వచ్చాను. ఇప్పుడా విచారం లేదు వాడి మొహంలో. కాలం అన్ని గాయాల్ని సుతారంగా మాన్పుతుంది.

'ఏంరా! నువ్వూ పెళ్ళి చేసుకోకపోయావా?' అడిగాను.

'ఇక తప్పేట్టు లేదురా! ఒంటరితనం భరించేట్టుగా లేదు' అన్నాడు నవ్వుతూ.

'నీ భార్య తరపు బంధువులెవ్వరూ లేరా?'

'ఉన్నారు. మా మామగారే ఇద్దరు ముగ్గురను స్వయంగా చూపారు. నాకే ఎందుకో బాగనిపించలేదు'.

'ఏం?'

'అసలు మా మామగారు కనిపిస్తేనే చాలురా. నా భార్య పాపా గుర్తు కొచ్చి మనసంతా ఏటో అయిపోతుంది. తిరిగి మనిషిని కావాలంటే నాల్గయిదు రోజులు పదుతుంది. అయినా శివా! నా

**చావా శివకోటి**

బ్రతుక్కి మళ్ళీ అలాంటి ఇల్లాలు దొరుకుతుందా?' అన్నాడు కళ్ళు తుడుచుకుంటూ.

'ఏమిటిరా ఇది! ఎవిరలా ఎవరుంటారు? నీలా నేనున్నానా? నాలా వాడున్నాడా?' అంటూండగా లోన నుంచి రమణ వచ్చి పెళ్లి కూతురు మంటపంలో కొచ్చింది. లోనకు రండి' అన్నాడు.

అంతా లోనకు నడిచాం.

పెళ్ళి కూతురు ఎలా ఉందో? మా సుదర్శనం గాడికి తగిన జోడే అవునో కాదో? చూసేందుకు ఆరాటంగా ముందుకెళ్ళాం.

అయితే పెళ్లి కూతురు అటువైపుగా తిరిగి ఉంది.

సుదర్శనం మమ్మల్ని చూసి లేవబోయాడు.

ఆగమన్నాం.

ఆ తరువాత పెళ్ళి కూతురు వైపు నేను దృష్టి పెట్టాను.

బావుంది. బొమ్మలా అలంకరించారు.

కానీ ఎక్కడో చూసినట్లనిపించింది.

'ఎక్కడ చూసాను?' అని మనస్సు పని ప్రారంభించింది.

ఎక్కడ? ఎక్కడ?? ఎక్కడ కనిపించింది???

ఇలా తల పరుగెడుతూనే ఉంది.

ఈ పరుగులో హేమలత అనే పిల్ల మనస్సులో కొచ్చింది.

రక్కున ఆగిపోయాను. ఛ! హేమలతా? అట్టా కాకూడదు అనుకుని—

మళ్ళీ పరిశీలనగా చూసాను.

గంగిరెద్దులాంటి అలంకరణలో ఉన్నా మనస్సాగక నిశితంగా చూసాను.

'అవును'.

'యస్... యస్' ఆవిడే హేమలతే.

ఆ హేమలత — విధవ గదా!

ఆవిడ కాదేమో అని తిరిగి దాపుకెళ్ళి చూసాను.

ఆవిడే.

మరి పది లక్షల రూపాయిల ఇన్సూరెన్స్ వస్తే తనేగా తీసుకెళ్ళి ఇచ్చింది.

అయినా భర్త చనిపోయి ఇంకా ఏడాది కూడా నిండినట్టు లేదు.

మనసు దర్శనం గానీ, ఆదర్శ వివాహంగానీ చేసుకొనడం లేదు గదా?

ఛ. అలాంటిదేదన్నా ఉంటే ప్రేమా దోమా ముదిరిందిరా. మీరు వచ్చేయండి. తల కట్టేద్దాం

అని చెప్పేవాడే గదా! చెప్పలేదంటె?

దానిలో ఏదో తిరకాసు ఉన్నట్టా?

ఇలా ఆలోచనలు పరుగెడుతుంటే బ్రాహ్మడు అక్షింతలు చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు. దాని నుంచి తేరుకునే వరకు మాంగల్య ధారణ పూర్తి అవడమే గాక ఆశీర్వదిస్తూ అక్షింతలూ వేయాల్సి వచ్చింది.

ఆ తరువాత అరుంధతి నక్షత్రాన్ని కూడా చూసి వచ్చారు.

అప్పుడు స్నేహితులకు పెళ్లి కూతురును పరిచయం చేసాడు నా దగ్గర కొచ్చి He is Siva my friend. D.M in Life Insurence అని.

తలెత్తి నమస్కరిస్తూ నన్ను చూసింది.

తెల్లబోయింది.

బెదిరినట్టుగా అనిపించింది.

నావైపు తిరిగి చూడలేకపోయింది.

ఆ అర్థక్షణంలోనే చెమట పట్టినట్టుంది. మొఖం తుడుచుకుంది.

'మీ పూర్తి పేరు హేమలత కదూ?' అడిగాను,



తల ఊపింది తడబడుతూ.

'నీకు తెలుసా ఏంట్రా?' అన్నాడు సుదర్శనం నవ్వుతూ. ఆశ్చర్యపోయి—

'ఎక్కడో చూసినట్లనిపించడంతో పాటు పేరు విన్నట్టుగా కూడా అనిపిస్తే' అని ఓ క్షణం ఆగి 'ఏ ఊరు?' అనడిగాను.

'ఊరేంటి? ఇక్కడే. టానీగంజ్. ఫైర్ ప్రూఫ్ మెటీరియలూ, కార్డు బోర్డు షాపూ, హోల్ సేల్ వ్యాపారం ఉంది'.

'ఓహో! అలాగా!' అని తల ఊపాను.

'నేనేదో అనుమానంలో పడినట్టుగా గ్రహించిన సుదర్శనం లత వైపు తిరిగి వాడు నీకెక్కడ తెల్సు?' అనడిగాడు.

పరిస్థితి చేయిదాటిపోతుందని అర్థమయింది నాకు. No ఈవిడ కాదురా! ఇలాగే ఉంటుంది. పెళ్ళి అలంకరణ వల్ల తికమక అయ్యాను. ఆవిడే ఈవిడా? అనిపించింది మొదట. పేరూ కలవడంతో ఆలోచనలో పడాల్సి వచ్చింది అన్నాను తేలికగా నవ్వుతూ.

లత మొఖంలో భయంపోయి ప్రశాంతత కనిపించింది. నా మాట విన్న తరువాత...

'అది సరే కాని శివా! ఈ రాత్రి నువ్వు ఉంటున్నావు. రాత్రికి నేనూ రాధా నువ్వూ కిషనూ కల్సి గడుపుతాం. రాజ్‌లో రెండు డబల్ రూంలు బుక్ చేసాను. వెళ్ళి రెస్టు తీసుకోండి. నేను వచ్చి కలుస్తాను' అంటూ అతిథులవైపుగా కదిలాడు.

'అలాగే' అని పది నిముషాలాగి లాడ్జికి చేరాం.

★★ ★★ ★★ ★★

హోటల్ రాజ్ బయట చూసేందుకు అంత గొప్పగా అనిపించలేదు.

గదులు మాత్రం చాలా బావున్నాయి. A.Cఉంది.

విశాలంగా, నీటుగా Supurbగా అనిపించాయి

రాధా నేను ఒక రూంలో కొచ్చాం.



సంక సంచీ గిరాటేసి మంచానికడ్డంగా పడ్డాడు రాధ.

'నిద్రవస్తుందేంట్రా?' అడిగాను.

'రాకపోయినా అలసటగా ఉందిగదా! పడుకుంటే పోతే.

సుదర్శన్ రాగానే వాడితో జాయినవచ్చు అన్నాడు.

"All right. అలాగే కానియ్' అన్నాను.

'నీకు నిద్ర రావడంలేదా?' అడిగాడు.

తల అడ్డంగా ఊపాను.

''ఏందిరా! అంత ఉత్సాహంగా వచ్చినవాడివి. ఏదో పోగొట్టుకున్నవానిలా అయిపోయావేంటి? ఇంటి దగ్గర పనులేమైనా ఉన్నాయా? are you all right?'

గౌరవంగా O.Kరా.

'అంటే?'

'ఎలా చెప్పాలో దాచి వావడంలేదు. తల పగిలిపోతోంది. How its is happend? పాలుపోవడం లేదు' అన్నాను కూర్చుంటూ.

'అసలు సంగతేమిట్రా? నీ కంగారుతో మమ్మల్ని కూడా' అంటూ వుండగా

'విలువలు నేనెరుగునపుడు— పిలవంద్రొక రాజహంస.

విలువ లెరిగి నేను పిలువ — కూసిందొక గుడ్లగూబ'

అన్న ఊటుకూరి గేయపాదం అందుకున్నాను. సుదర్శనం పని కూడా — అచ్చు — అలాగే అయిందని నా అనుమానం' అన్నాను.

తెల్లబోయి చూస్తుండిపోయాడు రాధ.

నాల్గు నిమిషాల తరువాత తేరుకొని 'అరే! శివా! అసలేం జరిగిందో అర్థమయ్యేలా చెప్పి వావరా! పెళ్ళా సలక్షణంగా ధూం—ధాంగా జరిగింది. దంపతులూ చిలకా గోరింకలలా ఉన్నారు. ముఖ్యంగా పిల్ల సలక్షణంగా అపరంజి బొమ్మలా ఉంది. సుదర్శనం ఎంతో అదృష్టవంతుడు. రంభలాంటి ఇల్లాలూ, కుభేరుడయ్యే ఆస్తీ దొరికిందని అంతా చెవులు కొరుక్కుంటుంటే' అని ఆగాడు.

'రాధా! ఈ లత నాకు తెల్సురా' అన్నాను బాధగా.

'ఎవరు? పెళ్ళి కూతురే? అయితే ఇంకా మంచిది. మరి ఈ పెథటిక్ ఫోజులేంటి? తికమకగా' అన్నాడు రాధ కోపంగా.

'అదికాదురా రాధా! నీకో విషయం చెప్పాలి. చెపుతాను. ఎంతయినా సుదర్శనం మనకి స్నేహితుడే గాక హితుడు. ఆత్మీయుడూను. అయితే నే చెప్పేదాన్ని మనస్సులోనే ఉంచేసుకో అని ఓ క్షణం ఆగి మన సుదర్శనానికి జరగాల్సిందిది గాదు అన్నాను.'

'ఇదిగో! నస' కొంచె ఆపి విషయంలోకి రా' అన్నాడు విసుగ్గా.

'అరేయ్! రాధా! ఈ పెళ్ళి కూతురుకు లోగడే పెళ్ళయిందిరా!' అన్నాను.

'ఛ! నోర్ముయ్. వెధవ్యాగుడూ నువ్వూ' అని మీదికొచ్చాడు.

'అరే! ఆగు! నే చెప్పింది అబద్ధం కాదు. విను. ఆపైన నువ్వేమన్నా పడతాను. ఈ పెళ్ళి కూతురు పేరు హేమలత. ఈవిడ మాజీ భర్త పేరు

## కొత్త చిత్రం

ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో మావిచిగురు, ఎగిరే పావురమా వంటి హిట్ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత స్రవంతి మూవీస్ రవికిశోర్ త్వరలో కృష్ణారెడ్డి దర్శకత్వంలో మరో చిత్రం నిర్మించనున్నారు. 'మాఘమానం' అంటూ రిలీజవైన ఈ చిత్రం గురించిన మరిన్ని వివరాలు త్వరలో. అలాగే స్రవంతి మూవీస్‌పై 'డిగ్రీ కాలేజీ' అనే టైటిల్ రిజిస్టర్ చేస్తున్నట్లు మయూరికి తెలిసింది.

- యం. నర్సింహారావు.



# జి.వి. అమరేశ్వర్రావు

# సెన్సేషనల్ థ్రిల్లర్

## త్వరలో

జిగ్ మోహన్. వృత్తి టైర్ల వ్యాపారం. అతని పేర పదిహేను లక్షలకు ఇన్సూరెన్స్ ఉంది. అతగాడు ఓ రాత్రి మేడమెట్లు దిగుతూ కార్పెట్టుకు కాలు తగులుకొనడంతో క్రిందపడి అదే ఊపులో క్రింది దాకా దొర్లి అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. నేనుగా ఈ కేసు డీల్ చేసి సెటిల్ చేసాను. పైకం మొత్తం ఈవిడకు అప్పగించాను. అంటే కావల్సిన ఎంతకాలూ, మొల్తాకు ఫీజూ అన్నీ చూసింది నేనే. ఆవిడే ఈ లత. అనుమానం పిసరంత అక్కర లేదు.'

'వీరికి సంతానమేమైనా ఉందా?' అడిగాడు రాధ.

'ఆ! మరచిపోయాను. వీరికో పాప ఉండాలి. ఉంది.'

'ఇప్పుడెక్కడ ఉన్నట్టు?'

'నాకెలా తెలుస్తుంది?'

'ఒకవేళ మన సుదర్శనంగాడు. ఈ విషయం తెల్సినా కానీ పెళ్ళి చేసుకున్నాడేమో?' అన్నాడు రాధ. అనుమానం వ్యక్తం చేస్తూ.

'అలాంటదద్దైనా ఉంటె మనకు తెలియపరుస్తాడుగదా!'

'అంటే మనవాడు మోసపోయాడంటావా?' అన్నాను.

'అంతేనేమో?'

'రానియి. వానితోనే మాటాడుదాం'

'ఆగి ఆగి పెళ్ళాడితే ఇలాగయితే పిచ్చోడయిపోడూ?'

అలాకాదు. వాళ్ళకు అర్థం గాకుండా నిజం రాబట్టగలగాలి. జాగ్రత్త.

★★ ★★ ★★ ★★

'ఏం ఎలా ఉందీ? అసౌకర్యంగా గానీ లేదుగదా?' అంటూ సుదర్శనం లోనికొచ్చాడు.

'ఛ. అదేం లేదు. బావుంది' అన్నాను.

రాధగాడు ఇంతలో బాత్ రూం నుంచి బయటికొచ్చి—

'సుదర్శనం బావుందిరా లాడ్జి' అని 'అరే నీది లవ్ మ్యారేజి అన్నారెవరో. నిజమా?' అన్నాడు.


'లవ్ పెళ్ళా? నన్ను గురించి ఎవడో వెధవ అంటే మీరెట్టా నమ్మారురా? అసలట్టాంటి యావ ఉంటే మీకంటే ముందే పెళ్ళాడేద్దును గదా! మీకంటే పెద్దాణ్ణయి ఉండి ఇప్పుడి దాకా ఆగి చావడమెందుకు?' అన్నాడు.

'అయితే రాధా వాడు కాజా తిన్నాడు. వాడికలా తినడం అలవాటే గదా' అని నవ్వాను.

'కాజా తినడమేంటి? నూటికి నూరుపా

### అక్కర్లేదు

కారెక్టర్ ఆర్టిస్టుగా చేస్తున్న రాజేంద్రప్రసాద్ రెమ్యూనరేషన్ గురించి పట్టు పట్టకపోయినా ఏదో క్యారెక్టర్లు ఎందుకు చేయటం అంటున్నారు. ఎక్స్‌పరిమెంట్స్ ద్వారా క్లిక్ అయితే అవకాశాలు వెల్లువలా వస్తాయని అనుకున్నా చిన్నా చితకా పాత్రలు ఒప్పుకోవడం మంచిది కాదని రాజేంద్రప్రసాద్ ఈ పాత్రల విషయమే పునరాలోచించుకుంటే మంచిదని పెద్దలైన పరిశీలకులు అంటున్నారు.



ళ్ళా తప్పు' అన్నాడు.

అంటె పెద్దలు చేసిన పెళ్ళి అంటావు?' అన్నాడు రాధ తిరిగి.

'అరేయ్ రాధా! వెధవ హాస్యాలాడకు. సాంప్రదాయం ప్రకారం చేసుకోవాలనే కోరిక అలాగే చేసుకున్నాను కూడా' అన్నాడు.

'విధవా వివాహాల పైన నీ అభిప్రాయమేమిట్రా?' అన్నాడు రాధ.

'ఛ! సుభమా అని వాడు పెళ్ళి పందిట్లో నుంచి వస్తుంటే ఏం వాగుడురా?' అని గద్దించాను నేను.

'ఇప్పుడలాంటి మాటలెందుకురా. పెళ్ళికాక ముందేదన్నా ఉంటె బాగు కానీ'

'నీది అలాంటిది కాదంటావు' అన్నాడు రాధ

ఉలిక్కిపడ్డట్టుగా అయి 'నా భార్య నికలా అనిపించిందట్రా?' అన్నాడు సుధర్శనం మొఖ మంతా మాడిన పెంకులాగయింది.

'ఛ! ఏం మాటాడుతున్నావురా? తాగావా ఏంటి? అంట్లవెధవాని' అన్నాను.

'ఛ! అలాంటిదేం లేదురా. మాకు తెలీకుండా నువ్వేమైనా గిమిక్కు గట్రా చేసావేమోననీ?'

''నో. నో.. అలాంటిదేంలేదు'

'అయితే సుభం'

అర్ధరాత్రి దాకా సుదర్శనం మాతోనే ఉండి మాకు మందూ మాకూ చూస్తూనే ఉన్నాడు. ఆ తరువాత శెలవు తీసుకొని వెళ్ళాడు.

సుదర్శనం ఎంతగా మోసపోయాడో అర్ధము యిన మేం చాలా బాధ పడ్డాం.

అయితే ఈ విషయాన్ని మా మిగిలిన మిత్రులకు కూడా చెప్పకుండా ఆ తెల్లవారు ఝామున ప్రయాణమై ఎవరి దారిన వాళ్ళం వెళ్ళిపోయాము

★★★★★★★★

కాలగమనంలో రెండు సంవత్సరాలు గడచిపోయినయి.

అయితే ఆ వేళ పొద్దు పొడుపులో సుదర్శనం కారు యాక్సిడెంటులో పోయాడని టెలిగ్రాం రావడంతో అంతులేని దుఃఖం ముంచుకు రాగా నిగ్రహించుకొని ఆఘమేఘాల పైన అక్కడికి చేరుకున్నాను.

నాకు చివరి చూపు దక్కింది.

ఆ రోజల్లా ఏడుస్తూనే ఉండిపోయాను.

ఆ తెల్లవారి రాధ కూడా వచ్చాడు.

నన్ను ఓదార్చాడు వాడు ఏడుస్తూ.

ఆరోజు గడచింది.

కొంత నిమ్మళపడ్డాను.

మా రాధాగాని మరదలు రోజా అని ఇక్కడ ఇన్సూరెన్సు ఆఫీసుకు మా దగ్గర నుంచి బదిలీ అయి వచ్చి అయిదారు నెలలయింది. ఇక్కడ దాకా వచ్చాం గనుక పలకరించి పోదామని ఆవిడి ఇంటికి వెళ్ళాం.

మమ్మల్ని ఆదరంగా చూసి ఏం పని మీద వచ్చారంది.

చెప్పాం. మా స్నేహితుడు పోయాడు అని.

మా సుదర్శనం పేరు వినగానే ఓ ఆయనా అని రాధవైపు తిరిగి 'బావా! ఆయన పేర ఇరవై లక్షలు ఇన్సూరెన్స్ వుంది. పిల్లలు కూడా లేరు. ఆవిడకే చెందుతుంది' అంది.

నాకా మాట వినగానే—

ఇందులో ఏదో తిరకాసుందనిపించిందప్పుడు

అక్కడ పది లక్షలు—

ఇక్కడ ఇరవై లక్షలు—

అసలివేమైనా పథకం ప్రకారం చేస్తున్న హత్యలు కావు గదా? అని.

అక్కడ నుంచి బయటపడి ఎవరితోవన వాళ్ళం విడిపోయాం.

అయితే నేను మాత్రం మా మేనజర్ని కల్సి—

నా అనుమానం చెప్పాను.

పాత కేసును డీల్ చేసింది నేనే అని కూడా చెప్పాను.

ఆయన పాపం ప్రయత్నం చేసి ఫైలు తెప్పించుకొని వివరంగా చూసాడు. డాక్టరు సర్టిఫికెటూ, పోలీస్ కేసు ఫైలూ వైగరా వాటి ఆధారంగా— మనకు జరిగింది క్లియర్ ఆక్సిడెంట్‌గా అనిపించింది.

లతనే కలుద్దామని వెళ్ళాను.

నన్ను చూసి లోనకు పిలిచి కూర్చుండబెట్టి—

'ఆవేళ చెప్పకుండానే వెళ్ళిపోయారేం?' అని శోకదేవతలా ప్రశ్నించింది.

అంతకు ముందు రోజు మమ్మల్ని ఏదో సందర్భంలో గుర్తు చేసుకున్నాడనీ మా స్నేహం ఎంతో గొప్పదని అనేక సందర్భాలలో చెప్పేవాడనీ కన్నీరు తుడుచుకుంటూ చెప్పింది.

అక్కడ దాకా పిల్చిన నేను అసలిది యాక్సిడెంటేనా అని ఆవిడ కళ్ళలోకి చూస్తూ సూటిగా అడగలేకపోయాను. ఆమె చెప్పింది విని ఆవిడ స్వయంగా గేటు దాకా సాగనంపితే బయటపడ్డాను

కానీ ఆవిడ చెప్తున్నది నిజం కాదు. ఆవిడ చేసిన రెండు హత్యలూ నిజం. పచ్చి నిజం.

## మరో సైన్మా



**అద్భుత నటి సౌందర్య కథానాయికగా 'అరుంధతి' పేరుతో హీరోయిన్ ఓరియెంటెడ్ ఫిల్మ్ క్రాంతికుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న విషయం పాఠకులకు తెలుసు. కాగా, పి.యన్. రామచంద్రరావు దర్శకత్వంలో సౌందర్య కథానాయికగా మరో చిత్రం త్వరలో సెట్స్ పైకి వెళ్ళనుందని మయూరికి తెలిసింది. ప్రస్తుతం కథా చర్చల్లో ఉన్న ఈ చిత్రం గురించిన మరిన్ని వివరాలు వచ్చే సంచికల్లోనే.**

**- యం. నర్సింహారావు.**

